క్లుప్తంగా

అభివృద్ధి ప్రణాళికలు తయారుచేయాలి



ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసరావు

బలిజిపేట: 2023–24ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పాఠశాల అభివృద్ధి ప్రణాళికను పక్కాగా తయారుచేయాలని ఎంఈఓ శ్రీనివాసరావు సూచించారు. ఈ మేరకు బలిజిపేట ఎంపీడీఓ కార్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు మౌలిక సదుపాయాల కల్పన, అకడమిక్ అంశాలకు సంబంధించి అన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, జగనన్న విద్యాకానుక, తదితర అంశాల గురించి పక్కాగా ప్రణాళిక చేయాలని కోరారు. ప్రణాళిక తయారీలో ఎటువంటి అనుమానాలు ఉన్నా వెంటనే తెలియచేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయానికి మైక్‌సెట్ వితరణ



గ్రంథాలయానికి వితరణగా ఇచ్చిన మైక్‌సెట్

బలిజిపేట: గురజాడ విద్యా సంస్థల అధినేత స్వామినాయుడు పెదపెంకి నేతాజీ గ్రంథాలయానికి మైక్‌సెట్‌ను వితరణగా పంపించినట్టు గ్రంథాలయ వ్యవస్థాపకుడు సంజీవనాయుడు సోమవారం తెలిపారు. మైక్‌సెట్‌తో పాటు కొన్ని పుస్తకాలను అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పి.భాస్కర్, కె.సుధీర్, పి.చంద్రమోహన్, పి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

చిన్నమ్మవారి ఘటాలతో తిరువీధి



అమ్మవారి ఘటాలతో తిరువీధి చేస్తున్న భక్తులు

సీతానగరం: మండలంలోని బూర్జ గ్రామంలో చిన్నమ్మవారి పండగను పురస్కరించుకుని అమ్మవారి ఘటాలతో గ్రామ పురవీధుల్లో తిరువీధి నిర్వహించారు. సోమవారం ప్రారంభమైన అమ్మవారి జాతర బుధవారం ఉదయం అనుపోత్సవం వరకు జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఏటా సంక్రాంతి పండగకు ముందువారం నిర్వహించే అమ్మవారి పండగ సందర్భంగా రాత్రిపూట సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. అమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కూడా ఘటాలను నెత్తిన పెట్టుకుంటారు.అమ్మవారి దీవెన కోసం మొక్కుకున్న వారంతా పండగకు హాజరై మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహక సభ్యులు సత్యారావు సూర్యారావు, రామారావు తెలియజేశారు.

ఖైనీ,గుట్కాలు దహనం



ఖైనీ, గుట్కాలను కాల్చివేస్తున్న పోలీసులు

సాలూరు: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 12 కేసుల్లో పట్టుకున్న ఖైనీ, గుట్కాలను పోలీసులు సోమవారం దహనం చేశారు. డీఎస్పీ సుభాష్ ఆధ్వర్యంలో పట్టణ శివారులో సీజ్ చేసిన సరుకును సీజ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై పాపారావు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు పరిశీలన

పాచిపెంట/మక్కువ: పాచిపెంట మండలంలోని పి.కోనవలస సమీపంలోని ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల సరిహద్దులోని చెక్‌పోస్టును డీఎస్పీ ఎ.సుభాష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. చెక్‌పోస్టు దాటుతున్న ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో సీఐ ధనుంజయరావు, సాలూరు రూరల్ ఎస్సై ప్రయోగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చెరువు పనుల పరిశీలన

మెంటాడ: మండలంలోని లోతుగెడ్డ, ఆంద్ర గ్రామాల్లో నిర్మాణ దశలోని సచివాలయ, ఆర్‌బీకే భవనాలతో పాటు చెరువు పనులను ఎంపీడీఓ తివిక్రమ్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా ప్రభుత్వ భవన నిర్మాణాలు పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఏవైనా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

పేదలకు సర్కారు కానుక

- నూతన సంవత్సరంలో రేషన్ బియ్యం ఉచితంగా సరఫరా
- 2,76,783 మంది కార్డుదారులకు ఏడాది పాటు లబ్ధి
- లబ్ధిదారుల హర్షం

జిల్లాలో కార్డుదారుల వివరాలు

రేషన్‌షాపులు	578
వాహనాలు	196
కార్డుదారులు	2,76,783
బియ్యం	9,76,880కిలోలు

బలిజిపేట: రేషన్ బియ్యాన్ని ఒక సంవత్సరం పాటు ఉచితంగా సరఫరా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఇప్పటి వరకు కిలో ఒక రూపాయికి బియ్యాన్ని పంపిణీ చేస్తున్న విషయం విదితమే. వాహనాల ద్వారా ఇంటింటికీ వచ్చి పంపిణీ చేస్తున్న బియ్యానికి ఈ ఏడాది ఎవరూ డబ్బులు చెల్లించరాదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నూతన సంవత్సరం కానుకగా ఉచితంగా బియ్యం అందిస్తోంది. ఈ క్రమంలో పార్వతీపురం మన్యం జిల్లాలో 2,76,783మంది కార్డుదారులకు లబ్ధిచేకూరనుంది. ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా బియ్యంతో పాటు అరకేజీ పంచదార, కిలో కందిపప్పు ఇస్తారు. వాటికి సంబంధించి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కేజీ కందిపప్పు రూ.67, అరకిలో పంచదారకు రూ.17 చెల్లించాలి. ఏఏవై కార్డుదారులకు కేజీ పంచదార రూ.13.50కి అందజేయనున్నారు.



పంపిణీ చేస్తున్న వాహనదారు

సంతోషం వ్యక్తం చేస్తున్న కార్డుదారులు

ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని ఉచితంగా అందచేయనుండంపై నిరుపేదలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమపై రూపాయి భారం పడకుండా ప్రభుత్వం ఆదుకుంటోందని సంతృప్తిగా ఉన్నారు. బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్న నేపథ్యంలో కార్డుదారులు రెండుసార్లు వేలిముద్రలు వేయాల్సి ఉంటుందని అధికారులు అంటున్నారు.

ప్రభుత్వ నిర్ణయంతో ఉచితంగా బియ్యం సరఫరా

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కార్డుదారులకు బియ్యం మాత్రమే ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. మిగిలిన సరుకులకు డబ్బులు చెల్లించి తీసుకోవాలి. సంవత్సరం పాటు కార్డుదారులకు బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తాం. మిగిలిన సరుకులకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

కె.వెంకటలక్ష్మి, డీఎస్ఓ,పార్వతీపురం మన్యం జిల్లా

క్రీడలతోనే విజ్ఞానం, ఉద్యోగాల్లో రిజర్వేషన్



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై కె. నీలకంఠం

సీతానగరం: విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం స్వచ్ఛంద సంస్థలపై ఉందని ఎస్సై కె.నీలకంఠం అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఎల్‌వీఆర్ సేవాసంస్థ వ్యవస్థాపకుడు అరవింద్‌కుమార్ ఆధ్వర్యంలో సీతానగరంలో మూడు రోజులు నిర్వహించ తలపెట్టిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులంతా వ్యాయామ విద్యపట్ల ఆసక్తి చూపడం శుభపరిణామమన్నారు. గ్రామాల్లో మంచిక్రీడాకారులున్నారని వారిని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. క్రీడలతో మానసిక వ్యాధులు నయమవుతాయని, విజ్ఞానం పెంపొందడానికి, ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్‌లు వర్తించడానికి చెడువ్యవసనాలు దూరం కావడానికి క్రీడలు దోహద పడతాయన్నారు. పశువైద్య శాఖ సబ్ డివిజనల్ ఎ.డి సీహెచ్ దీనకుమార్ మాట్లాడుతూ వాలీబాల్ పోటీలకు తొలిరోజునే 15 జట్లు హాజరు కావడం శుభపరిణామన్నారు. విద్యార్థులంతా సెలవు దినాల్లో క్రీడల పట్ల ఆసక్తి చూపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు అరవింద్‌కుమార్ సర్పంచ్ జె.తేరేజమ్మ, ఎంపీటీసీ ఎస్.గౌరి, స్థానిక నాయకులు ఎస్.హరిగోపాలరావు, ఆర్‌వీ పార్థసారథి, బి.శ్రీనివాసరావు, పిన్నింటి రామారావు, రాంబాబు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న హెచ్‌డీటీ షేక్ ఇబ్రహీం, ఏఓ ఎస్.అవినాష్

సీతానగరం: రైతుల నుంచి ధాన్యం కొనులు వేగవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.లక్ష్మునాయుడు, కార్యదర్శి పి.సన్యాశిరావులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీరైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకూ అమలు చేయకపోవడంతో రైతుల అవసరాలను అదునుగా తీసుకుని వర్తకులు తక్కువ డబ్బులకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో రైతులు పండించిన వరి నూర్పి విక్రయానికి సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఇంతవరకూ కొనుగోలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, ఏఓ ఎస్.అవినాష్‌లకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆర్ ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్‌వీ రమణమూర్తి, మండలరైతు సంఘం నాయకులు బి.అప్పారావు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పంట

- ఎమ్మెల్యే జోగారావు



వంతరాంలో లబ్ధిదారుకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: ప్రతి ఇంటా సంక్షేమ పంట పండించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. బలిజిపేట మండలం వంతరాంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామాలలోని ప్రతి కుటుంబంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకం అందిందో? లేదో? గడపగడపకు తిరిగి అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న అమ్మ ఒడి, రైతు భరోసా, ఇళ్లు, చిల్లర వ్యాపారులకు అందిస్తున్న జగనన్న తోడు, పావలా వడ్డీ, వంటి పథకాలు అర్హులకు కచ్చితంగా అందవలసిందేనని స్పష్టం చేశారు.

పార్టీకు అతీతంగా పథకాలు

ప్రతి గడపకు తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఒక ఇంట్లో వివిధ పథకాలకు అర్హులు ఎంతమంది ఉంటే అంతమందికి ఎటువంటి సిఫార్సులు లేకుండా, ఎవరిచుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా నేరుగా వలంటీర్ల ద్వారా అందిస్తున్న ప్రభుత్వం ఇదేనని చెప్పారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని వివరించారు. పథకాలతో పాటు అభివృద్ధిని అందిస్తోందని చెప్పారు. గ్రామాలలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా వలంటీర్ల ద్వారా సచివాలయంలోనే పనులు జరిపించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అర్హులకు నేరుగా లబ్ధి అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలసన్యాశినాయుడు, ఎంపీడీఓ భానుమూర్తి, తహసీల్దార్ సన్యాసి శర్మ, ఎంపీపీ జి.నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షురాలు బి.హేమలత, వి.సాయిరాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, బి.సత్యనారాయణమూర్తి, సర్పంచ్‌లు సుందరరావు, ఎన్.పాపారావు, బి.సింహాద్రినాయుడు, బి.అప్పలనాయుడు, కె.సింహాచలం, వి.తవిటినాయుడు, అచ్యుతరావు, కె.వెంకటరమణ, టి.ప్రసాద్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలంతా ఆధార్ అప్‌డేట్ చేయించాలి

సీతానగరం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నిత్యావసర సరుకులు పొందడానికి అవసరమైన ఆధార్ కార్డులను అందరూ అప్‌డేట్ చేయించుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు ఎం.బాబ్జీ అన్నారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సీడింగ్ కేంద్రాన్ని జెడ్పీటీసీ బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బి.శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులో సాంకేతికపరమైన కారణాలు తలెత్తడంతో కొంతమంది సంక్షేమ పథకాలు పొందడానికి అర్హత ఉన్నా పొందలేని పరిస్థితి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో సంక్షేమ పథకాలు మంజూరు చేయడంలో ప్రభుత్వంపై నిందలు వస్తున్నాయని తెలియజేశారు. ఇటీవల గ్రామాల్లో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో జగరుతున్న గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆధార్ కార్డుల్లో తప్పులున్నాయి గుర్తించామన్నారు. ఆధార్‌కార్డులు ఉన్నవారంతా కార్డును అప్‌డేట్ చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పొందవచ్చని తెలియజేశారు. ఇందుకోసం అంటిపేట, బూర్జ, సీతానగరం గ్రామాల్లో ఆధార్ సెంటర్లు ఏర్పాటు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కె.శ్రీనివాసరావు, బి.ముకుందరావు పాల్గొన్నారు.

పాడిపశువుల ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు పాటించాలి

సీతానగరం: శీతాకాలంలో చలికారణంగా పాడిపశువులు, దూడల్లో వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు మెలకువ పాటించాలని పశుసంవర్ధక శాఖ ఎ.డి సీహెచ్ దీనకుమార్ సూచించారు. ఈ మేరకు సోమవారం మండల పశువైద్యకేంద్రంలో ఆయన పాడిపశువులను తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చలికారణంగా పాడి పశువుల్లో జీర్ణకోశ వ్యాధులు, ఈనిన తరువాత కాల్షియం లోపం ఎక్కువగా ఉండి, పాడి దిగుబడి తక్కువగా ఉంటుందని, జ్వరంతో ఇబ్బందులు వస్తాయని తెలిపారు. పశువ్యాధుల నివారణకు పశువైద్య కేంద్రాలలో మందులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే దూడలను చల్లని ప్రదేశాల్లో ఉంచడం వల్ల న్యుమోనియా వ్యాధి బారిన పడతాయన్నారు. దీని నివారణకు దూడలను పశువుల సాలల్లో గాని లేదా ఇంటిగడపలో గోనె సంచులు వేసి అయినా ఉంచాలని హితవు పలికారు. దూడలన్నిటికీ నిర్దేశించిన గడువులోగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని రైతులను కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శంబరకు పండగొచ్చింది



అమ్మవారి గద్దె వద్ద ఘటానికి పూజలు చేస్తున్న భక్తులు



అమ్మవారిని తీసుకువచ్చేందుకు చేరుకున్న భక్తులు



కోలాటమాడుతున్న దృశ్యం



తప్పెట గుళ్ల ప్రదర్శన

పోలమాంబ అమ్మవారు సోమవారం శంబర గ్రామంలోకి చేరుకోవడంతో వందలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కోలాటమాడగా, యాదవ కులస్తులు తప్పెడు గుళ్లు ప్రదర్శించారు. అమ్మవారికి కాళ్ల నొప్పులు కారణంగా గ్రామంలోని చదురు గుడిలో విశ్రాంతి తీసుకుని, బుధ వారం నుంచి 14రోజుల పాటు ఆలయంలో కొలువై పూజలందుకుంటారు. ప్రతిరోజూ సాయంత్రం నుంచి రాత్రి వరకు అమ్మవారి ఘటాలను గ్రామంలోని అన్నిపురవీధుల్లో ఊరేగిస్తారు.

మక్కువ

ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్లు..

మెంటాడ: ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు సోమవారంతో నాలుగేళ్లు పూర్తయినట్లు ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు తెలిపారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన ప్రజల కష్టాలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి ఆనాడు ప్రజా సంకల్పయాత్రకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఆనాడు యాత్రలో తెలుసుకున్న ఎంతోమంది కష్టాలను ఈరోజు ఆయన ముఖ్యమంత్రి హోదాలో పరిష్కరిస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నేతగా ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అటువంటి నాయకుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు.

సంక్షేమ పాలనే సీఎం జగన్ లక్ష్యం



గుమ్మలక్ష్మీపురం: కిత్తలాంబలో సంక్షేమ పథకాల లబ్ధిని మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

- ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

గుమ్మలక్ష్మీపురం: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని గొయిపాక సచివాలయం పరిధి ఎస్టీ గొయిపాక, ఎస్సీ గొయిపాక, గండపాక, కిత్తలాంబ, గుల్లలంక, టంకు, రసాబడి గ్రామాలతో పాటు బీరుపాడు సచివాలయం పరిధిలోని వాడజంగి గ్రామంలో సోమవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ఆరాతీశారు. మూడేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఒక్కో సచివాలయానికి ప్రభుత్వం రూ.20 లక్షలు చొప్పున కేటాయించిందన్నారు. ఆ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

ఘన స్వాగతం

'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా గ్రామా ల్లో పర్యటించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి గిరిజనులు ఘన స్వాగతం పలికారు. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు అయినా తమప్రాంతానికి సరైన రోడ్డు, రవాణా సౌకర్యం లేదని, కానీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి చొర వతో ప్రభుత్వం తమ గ్రామాలకు రోడ్లు నిర్మించడంతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంబురుక దీనమయ్య, జెడ్పీటీసీ మండంగి రాధిక, వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, లక్ష్మణరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు,గొయిపాక సర్పంచ్ కారంగి లక్ష్మి, ఎంపీటీసీ కొండగొర్రి కవిత, ఎస్సీ, ఎస్టీ సెల్ కనీ్వనర్లు సామల మాధవరావు, తోయక గోపాల్, పార్టీ నాయకులు కృష్ణమూర్తి, ఫిలి ఫ్, హర్షవర్ధన్, జయకుమార్, గురుమూర్తి పాల్గొన్నారు.

నేడు జర్నలో 'గడపగడపకు..'

గుమ్మలక్ష్మీపురం: మండలంలో జర్న గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ కుంబురుక దీనమయ్య తెలిపారు. ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక అధికారులు హాజరుకావాలని కోరారు.

సంక్షేమ పాలనకు సంకల్పయాత్రలో బీజం..

- మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

సాలూరు:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు నాటి ప్రజా సంకల్పయాత్రలోనే బీజం పడిందని మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు అన్నారు. ప్రతిపక్ష నేత హోదాలో ప్రజా సంకల్పయాత్ర చేపట్టి సోమవారానికి నాలుగేళ్లు పూర్తయిన నేపథ్యంలో పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వంగపండు మాట్లాడుతూ, రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అవినీతికి దూరంగా పాలన సాగిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు మాధవరావు, గిరి రఘు, రాంబాయి, రమణ, రామకృష్ణ, అప్పలస్వామి, దాలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, తదితరులు



బాగువలసలో రాజన్న విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న, రెడ్డి పద్మావతి, తదితరులు

బాగువలసలో..

మండలంలోని బాగువలసలో జిల్లా గ్రంథాలయాల చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.